24-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - జ్ఞాన రత్నాలను ఇచ్చి పుచ్చుకుంటూ మీరు ఒకరికొకరు జ్ఞానంతో పాలన చేసుకోవాలి, పరస్పరం చాలా-చాలా ప్రేమతో ఉండాలి"

ప్రశ్న:- అనారోగ్యము లేక కర్మభోగము ఉన్నా కూడా అపారమైన సంతోషము ఏ ఆధారముపై ఉండగలదు?

జవాబు:- విచార సాగర మంథనము చేసే అలవాటును ఏర్పరచుకోండి. ఏదైనా కర్మభోగము లేక అనారోగ్యం వచ్చినట్లయితే మీతో మీరు మాట్లాడుకుంటూ ఉండండి - ఇప్పుడు నేను 84 జన్మల పాత్రను పూర్తి చేసాను, ఇది పాత చెప్పు, ఈ పాత లెక్కాచారాలను సమాప్తం చేసుకోవాలి. తర్వాత మనం 21 జన్మల వరకు అన్ని వ్యాధుల నుండి ముక్తులై పోతాము. ఏదైనా అనారోగ్యం తొలగిపోతూ ఉంటే సంతోషము కలుగుతుంది కదా.

పాట:- మాతా, ఓ మాతా...

ఓంశాంతి. ఇది మాతల మహిమ, వందే మాతరమ్. ఓ మాతా, నీవు శివబాబా భండారము నుండి అందరి పాలనను చేస్తావు. నీకు శివబాబా భండారము నుండి జ్ఞాన రత్నాల ఖజానా లభిస్తుంది లేక జ్ఞానామృతపు కలశము ద్వారా నీ పాలన జరుగుతుంది. వాస్తవానికి మహిమ శివబాబాదే, వారు చేసేవారు, చేయించేవారు. మాత అనగా జగదంబ. తప్పకుండా ఇతర మాతలు కూడా ఉంటారు, ఈ మాతలకే మహిమ ఉంది. మాత చాలా చాలా బాగా పాలన చేస్తుంది. శివబాబా యజ్ఞములో ఎవరైతే ఉంటారో వారికి స్థూలముగా కూడా పాలన జరుగుతుంది మరియు అవినాశీ జ్ఞాన రత్నాల ద్వారా అయితే అందరి పాలన జరుగుతుంది. పాలన చేసేవారు మెజారిటీ మాతలే ఉంటారు. సోదరీల పాలన చేసే సోదరులు కూడా చాలామంది ఉంటారు. అంతేకానీ, కేవలం సోదరీలే సోదరుల పాలనను చేస్తారని కాదు. ఇరువురూ జ్ఞాన రత్నాలను ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా సోదరుడు సోదరికి, సోదరి సోదరునికి పాలన చేసుకుంటారు. పిల్లలు చాలా ప్రేమగా ఉండాలి. ఈ ప్రపంచములోనైతే ఒకరికొకరు వికారాలనే ఇచ్చుకుంటూ ఉంటారు, పరస్పరంలో శత్రువుల వలె ఉంటారు. ఇక్కడ అవినాశీ జ్ఞాన రత్నాల ఖజానాను ఇస్తారు. వారు రాళ్ళు విసురుకుంటున్నట్లుగా ఉంటారు ఎందుకంటే వారు ఉండడమే రాతిబుద్ధి కలవారిగా ఉన్నారు. అలాగని రాళ్లు విసురుతారని కాదు, ఇది ఒక వివరణ. మీరు సోదరీ-సోదరులు, బ్రహ్మాకుమారులు-కుమారీలు. మీ పేరు కూడా చాలా భారీగా ఉంటుంది. బ్రహ్మాకుమారీలు ఉన్నప్పుడు కుమారులు కూడా తప్పకుండా ఉంటారు. ప్రజాపిత బ్రహ్మా ఉన్నట్లయితే తప్పకుండా బ్రాహ్మణ-బ్రాహ్మణీలు కూడా ఉంటారు. బోర్డును చదివి గాభరా పడకూడదు. ప్రజాపిత బ్రహ్మా సంతానము తప్పకుండా బ్రహ్మాకుమారులు-కుమారీలుగా ఉంటారు. దీనిలో బుద్ధిని ఉపయోగించడం జరుగుతుంది.

గీతలో మాతలకు మహిమ ఉంది. జగదంబ సరస్వతి అని అన్నా కూడా తప్పకుండా కుమారులు మరియు కుమారీలు ఉంటారు. తప్పకుండా ఫ్యామిలీ ఉంటుంది. ఇది కూడా అర్థం చేసుకోవలసిన విషయం కదా. ప్రజాపిత అని రాయబడి ఉంది కదా అని భావిస్తారు కూడా. బ్రహ్మాను ప్రజాపిత బ్రహ్మా అని అనడం జరుగుతుంది. వీరు సాకారీ సృష్టికి తండ్రి. ప్రజాపిత బ్రహ్మా ద్వారా బ్రాహ్మణ కులము యొక్క రచన జరిగింది అని అంటూ ఉంటారు. ఆది సనాతనులుగా మొట్టమొదట బ్రాహ్మణులే అవుతారు. వాస్తవానికి ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం అని అనడము తప్పు. అది సత్యయుగం యొక్క ధర్మము. ఆది సనాతన బ్రాహ్మణ ధర్మం ఏదైతే ఉందో, అది కనుమరుగైపోయింది. పరమపిత పరమాత్మ ప్రజాపిత బ్రహ్మా ద్వారా బ్రాహ్మణ ధర్మాన్ని రచిస్తారు. కావున ఈ సంగమయుగము దేవీ-దేవతా ధర్మం కన్నా కూడా ఉన్నతమైనది అయ్యింది. మొదట ఈ బ్రాహ్మణ ధర్మం ఉంది, దీనిని పిలక అని అంటారు. దీనిని సంగమయుగీ ఆది సనాతన బ్రాహ్మణ ధర్మం అని అంటారు. ఇది అర్థం చేసుకోవలసిన ఎంత మంచి రహస్యము. మొదట ఎవరైనా వచ్చినప్పుడు వారికి తండ్రి పరిచయాన్ని ఇవ్వండి అని బాబా అర్థం చేయించారు. ఇది ముఖ్యమైనది. బ్రాహ్మణులకు రాజధాని అయితే లేదు. సత్యయుగీ దైవీ విశ్వ రాజ్యాధికారము మీ ఈశ్వరీయ జన్మ సిద్ధ అధికారము అని రాయబడుతుంది. దేవీ-దేవతా ధర్మమైతే తప్పకుండా ఉంది. కానీ వారికి ఈ రాజధాని ఎప్పుడు మరియు ఎలా లభిస్తుంది అన్నది కూడా అర్థం చేయించవలసి ఉంటుంది, అందుకే త్రిమూర్తి చిత్రాన్ని తప్పకుండా ఎదురుగా ఉంచాలి. స్వర్గ రాజ్యాధికారము మీ జన్మ సిద్ధ అధికారము అని ఇందులో రాయబడి ఉంది. ఎవరి ద్వారా? ఇది కూడా రాయవలసి ఉంటుంది. ఈ బోర్డును తయారుచేసి ప్రతి ఒక్కరు తమ ఇంట్లో పెట్టుకోవాలి. ఏ విధంగా గవర్నమెంట్

ఆఫీసర్ల బోర్డులు ఉంటాయి కదా. కొందరి వద్ద బ్యాడ్జీలు ఉంటాయి. అందరికీ తమ-తమ గుర్తులు ఉంటాయి. మీ గుర్తులు కూడా ఉండాలి. బాబా డైరెక్షన్లు ఇస్తారు, అమలులోకి తీసుకురావడమైతే పిల్లల పని కదా. విహంగ మార్గపు సేవను చేయాలి. ఇది చాలా ముఖ్యమైన విషయము. డాక్టరు, బ్యారిస్టరు మొదలైన వారందరి ఇంట్లో బోర్డు పెట్టబడి ఉంటుంది కదా. మీది కూడా బోర్డు పెట్టబడి ఉండాలి - శివబాబా నుండి బ్రహ్మ ద్వారా స్వర్గ రాజ్యాధికారము ఎలా లభిస్తుంది అన్నది వచ్చి అర్థం చేసుకోండి. బాబా డైరెక్షన్లు ఇస్తారు, వాటిని మనుష్యులు చూసి ఆశ్చర్యపోతారు. అర్థం చేసుకునేందుకు లోపలకి వస్తారు. ఫ్లాట్ బయట కూడా బోర్డును పెట్టవచ్చు. ఎవరికి ఏ వ్యాపారము ఉంటుందో వారు బోర్డును పెట్టాలి. ఒకరి నుండి ఒకరు నేర్చుకోవాలి. కానీ పిల్లలపై మాయ యొక్క దాడి చాలా ఉంటుంది, మేము బాబా వద్దకు వెళ్తున్నాము అన్న నిశ్చయము ఉండదు. 84 జన్మల పాత్ర పూర్తయ్యింది, మళ్ళీ కొత్త ప్రపంచము, స్వర్గములోకి వచ్చి వారసత్వాన్ని తీసుకుంటాము - ఇది గుర్తుండదు. బాబా అంటారు, కర్మ చేయండి, ఇక ఎంత సమయం లభిస్తే అంత బాబాను స్మృతి చేయండి. మీరు ఈ దండోరాను మోగిస్తూ ఉండండి - ఇది అందరి అంతిమ జన్మ. పునర్జన్మలు మళ్ళీ మృత్యు లోకంలో తీసుకోకూడదు. ఇక మృత్యులోకము అంతమవ్వనున్నదని కూడా మీకు తెలుసు. మొదట నిర్వాణధామానికి వెళ్ళాలి, ఈ విధముగా మీతో మీరు మాట్లాడుకుంటూ ఉండాలి, దీనిని విచార సాగర మంథనము అని అంటారు. బాబా అంటారు మీరు కర్మయోగులు. మీకు జంతువుపైన తాబేలు వంటి తెలివి కూడా లేదా? అదికూడా శరీర నిర్వహణార్థము గడ్డి మొదలైనవి తిని మళ్ళీ కర్మేంద్రియాలను ఇముడ్చుకొని శాంతిలో కూర్చుంటుంది. పిల్లలైన మీరు బాబా స్మృతిలో ఉండాలి. స్వదర్శన చక్రాన్ని తిప్పాలి. స్వయాన్ని మాస్టర్ బీజరూపుడుగా భావించాలి. బీజములో వృక్షము యొక్క జ్ఞానమంతా ఉంది- దీని ఉత్పత్తి లేక పాలన ఎలా జరుగుతుంది, డ్రామాలో 84 జన్మల చక్రము ఎలా తిరుగుతుంది? 84 జన్మల చక్రము కొరకే ఈ చిత్రము (చక్రము యొక్క చిత్రము) తయారు చేయించడం జరుగుతుంది. ఆత్మ 84 లక్షల యోనులలోకి వెళ్తుంది అని మనుష్యులు భావిస్తారు కానీ మీరు కేవలం 84 జన్మలే తీసుకుంటారు అని బాబా మీకు అర్థం చేయించారు. ఆది సనాతన దేవీ దేవతా ధర్మం వారు ఎవరైతే ఉంటారో అనగా ఎవరైతే బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతారో వారే 84 జన్మలను తీసుకుంటారు. మీకు 84 జన్మలను గూర్చి తెలుసు. బ్రహ్మ రాత్రి మరియు బ్రహ్మ పగలు అని అంటారు. ఇందులో 84 జన్మలూ వచ్చేస్తాయి. త్రిమూర్తి బోర్డును తయారుచేసి ఇది ఈశ్వరీయ జన్మ సిద్ధ అధికారము, కావున తీసుకోవాలనుకుంటే తీసుకోండి అని అందులో వ్రాయండి. 'నౌ ఆర్ నెవర్' అనగా ఇప్పుడు లేకపోతే మరెప్పుడూ లేదు. ఈ రానున్న మహా భారత యుద్ధానికి ముందే పురుషార్థము చేయాలి.

రాముడు (శివుడు) ఏమిస్తారు మరియు రావణుడు ఏమిస్తాడు అన్నది మీకు తెలుసు. అర్ధకల్పం రామరాజ్యం, అర్ధకల్పం రావణ రాజ్యం, అంతేకానీ పరమాత్మయే దుఃఖము ఇస్తారని కాదు. దుఃఖమును ఇచ్చేవాడు రావణుడు, పంచ వికారాలు. అవే వికారులుగా తయారుచేస్తాయి. పిల్లలకు రోజూ రకరకాలుగా అర్థం చేయించడం జరుగుతుంది. కావున సంతోషంగా ఉండాలి కదా! శివబాబా రోజూ చదివిస్తారని మీకు తెలుసు. సాకారుడిని స్మృతి చేయాలి అని కాదు, శివబాబా మనకు బ్రహ్మబాబా ద్వారా సహజ రాజయోగాన్ని నేర్పిస్తారు. శివబాబా ప్రజాపిత బ్రహ్మలోనే వస్తారు. ఇంకెవరినీ ప్రజాపిత బ్రహ్మ అని అనడానికి వీల్లేదు. బ్రాహ్మణులు కూడా తప్పకుండా కావాలి. క్షణములో ముక్తి, జీవన్ముక్తుల వారసత్వమును మరియు రాజ్య భాగ్యమును తీసుకోండి అని గానం చేస్తారు. తాము శివబాబా పిల్లలము అని పిల్లలు అంటారు. వారు ఉన్నదే స్వర్గ రచయిత. మరి తప్పకుండా మనకు కూడా స్వర్గ రాజ్యంను ఇస్తారు. బాబా ఎంత అద్భుతమైనవారు! జనకునికి ఒక్క క్షణములో జీవన్ముక్తి లభించింది అని కూడా అంటూ ఉంటారు. ఇప్పుడు మనం శివబాబాకు చెందినవారిగా అయ్యామని మీకు తెలుసు. శివబాబాను తప్పకుండా స్మృతి చేయవలసి ఉంటుంది. పిల్లలను దత్తత తీసుకున్నప్పుడు వారికి మొదట నేను ఫలానావారి కొడుకును, ఇప్పుడు ఫలానావారి కొడుకుగా అయ్యాను అని తెలిసి ఉంటుంది. వారినుండి మనస్సు తొలగిపోతూ ఉంటుంది మరియు వీరితో జోడించబడుతూ ఉంటుంది. అలాగే మనం ఇక్కడ కూడా, మేము శివబాబాకు దత్తత తీసుకోబడ్డ పిల్లలము అని అంటాము. మళ్ళీ ఆ లౌకిక తండ్రిని స్మృతి చేయడం వల్ల లాభమేముంది? అతి ప్రియమైన తండ్రి ఇంత గొప్ప సంపదను ఇస్తారు. తండ్రి కూడా కష్టపడి పిల్లలను యోగ్యులుగా తయారుచేస్తారు కదా! అటువంటి తండ్రిని మీరు ఘడియ, ఘడియ మరచిపోతున్నారు. మిగిలినవారంతా మీకు దుఃఖాన్ని ఇచ్చేవారే, అయినా వారిని స్మృతి చేస్తూ ఉంటారు మరియు తండ్రినైన నన్ను మరచిపోతున్నారు. మీరు మీ ఇంట్లోనే ఉండండి కానీ బాబాను స్మృతి చేయండి, ఇందులోనే కష్టపడాలి. కేవలం నాకు చెందినవారిగా అయి ఉండండి, నిరంతరమూ నన్ను స్మృతి చేయండి మరియు కొత్త ప్రపంచాన్ని స్మృతి చేయండి. ఇదంతా స్మశానవాటికగా మారనున్నది. మీరు నా వారిగా అయ్యారు అంటే విశ్వానికి యజమానులుగా అయినట్లు. మేము బాబాకు చెందినవారిగా అయ్యాము, మళ్ళీ భవిష్యత్తులో స్వర్గానికి

యజమానులుగా అవుతాము అని మీకు తెలుసు. సంతోషము యొక్క పాదరసం పైకి ఎక్కాలి.

ఇది పాత శరీరమని కూడా మీకు తెలుసు. కర్మభోగాన్ని అనుభవించవలసి ఉంటుంది. మమ్మా, బాబాలు కూడా ఎంతో సంతోషంగా కర్మభోగాన్ని అనుభవిస్తారు. మళ్ళీ భవిష్యత్తులోని 21 జన్మల సుఖము ఎంత భారీ అయినది. ఇది అయితే పాత చెప్పు, కర్మభోగాన్ని అనుభవిస్తూ ఉంటారు, మళ్ళీ 21 జన్మల వరకూ దీని నుండి విముక్తులవుతారు. ఏదైనా రోగము తగ్గిపోతూ ఉంటే సంతోషము కలుగుతూ ఉంటుంది కదా. ఏదైనా ఆపద వచ్చి తొలగిపోతే ఎంతో సంతోషము కలుగుతుంది కదా. ఇప్పుడు జన్మ జన్మాంతరాల వరకూ ఆపదలన్నీ తొలగిపోనున్నాయని మీకు తెలుసు. ఇప్పుడు మనం బాబా వద్దకు వెళ్తాము. ఇదే విచార సాగర మంథనము చేసి పాయింట్లను వెలికితీయడం. ఈ విధముగా మీతో మీరు మాట్లాడుకుంటూ ఉండండి అని బాబా సలహాను ఇస్తూ ఉంటారు. మనం 84 జన్మల చక్రాన్ని పూర్తిచేసాము, ఇప్పుడు బాబా వద్దకు వెళతాము. మళ్ళీ బాబా యొక్క వారసత్వాన్ని పొందుతాము. సాక్షాత్కారాలు కూడా పొందుతారు. ఈ సమయంలో పరోక్షంగా మరియు ప్రత్యక్షంగా ఉన్నారు. మమ్మాకు ఏ విధమైన సాక్షాత్కారం జరుగలేదు, బాబాకు జరిగింది. బాబాకు వినాశనం మరియు స్థాపనల సాక్షాత్కారాలు జరిగాయి. వీరికి భవిష్యత్తు యొక్క సాక్షాత్కారం ఖచ్చితముగా జరిగింది కానీ నేనే ఈ విష్ణువుగా అవుతాను అన్నది మొదట అర్థమవలేదు. నేను ఈ వికారీ గృహస్థ ధర్మం నుండి ఇప్పుడు నిర్వికారీ గృహస్థ ధర్మంలోకి వెళ్తాను, తతత్వము అన్నది తర్వాత అర్థం చేసుకున్నారు. మీరు కూడా బాబా చదువు ద్వారా ఈ విధంగా తయారవుతారు, రేస్ చేయాలి. పాటలో మమ్మా మహిమ ఉంది. జగదాంబ అని ఎవరిని అంటారో మీరు తెలుసుకున్నారు. నిజానికి మాత, పితలు ఎవరు? మాత, పిత అని అనడంతో జగదాంబ గుర్తుకు రారు. వారు అయితే నిరాకారులు, ఇది మీ బుద్ధిలో ఉంది. తండ్రి అన్న పదము గాడ్ ఫాదర్ కు వర్తిస్తుంది, వారు నిరాకారుడు. మాత అయితే నిరాకారి కాలేరు, తండ్రి నిరాకారుడు. తప్పకుండా వారసత్వాన్ని ఇస్తారు. కావున వారు ఇక్కడకు తమ పరిచయమును ఇచ్చేందుకు రావలసి ఉంటుంది కదా. మరి వారికి తప్పకుండా ఒక మాత కావాలి. కావున ఈ బ్రహ్మ పెద్ద తల్లి అవుతారు. తాత నిరాకారుడు, ఇది ఎంత అద్భుతమైన జ్ఞానం. కానీ వీరు పురుషుడు, ఎందుకంటే ఇది ముఖవంశావళి కదా. ఇది చాలా అద్భుతమైన జ్ఞానం. తండ్రి అంటారు -ఎంతటి గుహ్యమైన రహస్యాన్ని అర్థం చేయిస్తాను. మాత, పితలు ఎవరు అన్నది ఎవరి బుద్ధిలోనూ కూర్చోనజాలదు. వారు ఇది శ్రీ కృష్ణుని కొరకు అని భావిస్తారు. కేవలం ఈ ఒక్క పొరపాటును చేసారు. దీనినే ఏకైక పొరపాటు అని అంటారు. ఎవరో ఒకరు నిమిత్తులుగా అవ్వాలి కదా. ఏ పొరపాటు జరిగిన కారణముగా భారత్ ఇంత దుఃఖితముగా అవుతుంది? ఇప్పుడు మీకు తెలుసు ఎవరు మిమ్మల్ని మరపింపజేసారు? ఏ కారణము వల్ల మీరు మర్చిపోయారు? తప్పకుండా మాయా రావణుడే విముఖులుగా చేసాడు. ఏ విధముగా బాబా చేసేవారు మరియు చేయించేవారో అలాగే మాయ కూడా చేసే మరియు చేయించే దుఃఖదాత... అది చేసే మరియు చేయించే దుఃఖదాత మరియు వీరు (శివబాబా ) చేసేవారు మరియు చేయించేవారు సుఖదాత. మాయ బాబా నుండి విముఖముగా చేస్తుంది. హే ఆత్మల్లారా, నిరంతరమూ తండ్రినైన నన్ను స్మృతి చేయండి అని తండ్రి ఇప్పుడు స్వయంగా చెబుతున్నారు. మీరు నా పిల్లలు, మీరు వారసత్వాన్ని తీసుకోవాలి, కేవలం నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి. బ్రహ్మ ద్వారా అనంతమైన తండ్రి మతము లభిస్తుంది. గురు బ్రహ్మ అని అంటారు కదా. ఇదంతా భక్తి మార్గపు మహిమ. గురు బ్రహ్మ అన్నది ప్రసిద్ధమైనది. వారు మళ్ళీ ఈశ్వరుడు సర్వవ్యాపి అని అనేస్తారు. వారు నిజమే చెబుతున్నారు అని ఇంతకుముందు మనం కూడా భావించేవారము. కానీ మాయ వారి చేత అలా చెప్పింపజేస్తోంది అని ఇప్పుడు అర్థం చేసుకున్నాము. కింద పడవేసేందుకు మాయ పొరపాటు చేయిస్తుంది మరియు ఉన్నతముగా పైకెక్కించేందుకు బాబా పొరపాట్లు లేనివారిగా చేస్తూ ఉంటారు. బాబా చాలా మంచి భాగ్యమును తయారుచేస్తారు. తండ్రిని స్మృతి చేయాలి- ఇదైతే చాలా సహజము, అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వయాన్ని మాస్టర్ బీజరూపులుగా భావిస్తూ కర్మేంద్రియాలను ఇముడ్చుకొని శాంతిలో కూర్చునే అభ్యాసము చేయాలి.

2. విచార సాగర మంథనము చేసి సంతోషములో ఉండాలి మరియు చాలా సంతోషముతో పాత కర్మభోగాన్ని సమాప్తం

చేసుకోవాలి. నేను 84 జన్మల చక్రమును పూర్తిచేసాను, ఇప్పుడు శివబాబా వద్దకు వెళ్తున్నాను అని మీతో మీరు మాట్లాడుకోవాలి.

వరదానము:- గౌరవమును యాచించేందుకు బదులుగా సదా ఉన్నతమైన స్థితిలో ఉండే సర్వుల పూజ్యనీయ భవ.

తాము ముందుకు వెళుతున్నా కానీ ఇతరులు తాము ముందుకు వెళుతున్న దానికి తమకు గౌరవమును ఇవ్వడం లేదు అని చాలా మంది పిల్లలు భావిస్తారు. కానీ గౌరవమును యాచించేందుకు బదులుగా స్వయానికి స్వయమే గౌరవమును ఇచ్చుకున్నట్లయితే ఇతరులు కూడా స్వతహాగానే గౌరవమును ఇస్తారు. స్వయానికి గౌరవమును ఇచ్చుకోవడం అనగా స్వయమును సదా మహాన్ శ్రేష్ఠ ఆత్మగా అనుభవం చేసుకోవడం. ఎలాగైతే మూర్తి ఆసనంపై ఉన్నప్పుడు పూజ్యనీయంగా ఉంటుంది, అలాగే మీరు కూడా సదా తమ ఉన్నతమైన స్థితిలో స్థితులై ఉండండి, అప్పుడు పూజ్యనీయులుగా అయిపోతారు, అందరూ తమంతట తామే గౌరవమును ఇస్తారు.

స్లోగన్:- మాయను తిరస్కరించేవారే సర్వుల సత్కారులుగా అవుతారు.